
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 12 జనవరి 2024





ఉద్యానవన రైతులకు సూచనలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని బడేవారిపాలెం నూకవరం గ్రామంలో కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి. ప్రసాద్ బాబు, మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్, కందుకూరు ఉద్యానవన అధికారి పి.బ్రహ్మ సాయి రైతులతో కలిసి మిరప మరియు మినుము పంటలను పరిశీలించారు. డాక్టర్ జి ప్రసాద్ బాబు మిరప పంట లోలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్ర మంలో ఉద్యానవన సహాయ కులు ఖాదర్ బాషా ఉన్నారు.



రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



నెల్లూరులో దీక్షా శిబిరంలో అంగన్‌వాడీలు

ఎస్‌డబ్ల్యుఎఫ్ సంఘీభావం

ప్రజాశక్తి -నెల్లూరు : అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరింది. గురువారం కలెక్టరేట్ ఎదుట అంగన్ వాడీలు చేపట్టిన 24 గంటల రిలే దీక్షలకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరై తమ సంఘీ భావం తెలిపారు. తొలుత బుధవారం 24 గంటల దీక్షల్లో కూర్చున్న నెల్లూరు అర్బన్, కావలి, కోవూరు ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ విజయమ్మ, ఎల్.వి. శేషమ్మ, అనిత, విజయలత, ధనలక్ష్మి, నెహరున్నీసా, బుజ్జమ్మ, రాజేశ్వరి, వజ్రమ్మలకు యూనియన్ జిల్లా కమిటీ నాయకులు నిమ్మరసం అందజేసి దీక్షలను విరమింప చేశారు. రాపూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కె.ప్రమీల, ఎం.జయసుధ, పి.రాపూరమ్మ, జి.రామలక్ష్మి, కె.నరసమ్మ,కె. క్రిష్ణమ్మ, ఆర్.పార్వతి, వై.శంకరమ్మ, కె.శిరీషాలు దీక్షలు కూర్చున్నారు. వీరికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎ.కామక్షి, ఆర్. వెంకటకుమారిలు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభిం పచేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్, కె. అజయ్‌కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆందోళన చేస్తుంటే అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలం భిస్తుందన్నారు. ఎస్మా చట్టాన్ని ఉపయోగించడం దారుణ మన్నారు. వెంటనే దాన్ని వెంటనే ఉపసం హరిం చుకుని అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు నంద్యాల రాజశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి పి.దశరద, సిఐటియు నగర,రూరల్ అధ్యక్షులు జి.నాగేశ్వరరావు, కొండాప్రసాద్, బత్తల కృష్ణయ్య, అల్లాడి గోపాల్, ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ నాయకులు , పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఉలవపాడు : ఇక్కడ చేస్తున్న అంగన్‌వాడీల ఆందోళన 31వ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం దురుసుగా వ్యవహరిస్తూ సోకాజు నోటీసులు జారీ చేయడం సరికాదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వ చర్యను ఖండించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాత్రిపూట మహిళలని చూడకుండా ఇళ్లకెళ్లి దురుసుగా ప్రవర్తిస్తూ నోటీసులు జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబికుమార్, ప్రాజెక్ట్ లీడర్ సిహెచ్ ఇందిరావతి, సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి వాకా.లతా రెడ్డి, గుడ్లూరు అధ్యక్షురాలు ఎస్.కె. పద్మజ లింగసముద్రం అధ్యక్షరాలు బి మార్తమ్మ, సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మ డి రమాదేవి పత్రే తిరుపతమ్మ సిహెచ్ రమాదేవి, ప్రసన్న, శ్రీదేవి పంతగాని.రమణ, కత్తి బుజ్జమ్మ, బి వరలక్ష్మి ఎస్.కే షాహినా, బండి శేషమ్మ ,ఎస్.కె అమీర్ ఉన్నిసా, కష్ణకుమారి ఉన్నారు.



ఉలవపాడులో..



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్‌మర్మత్

పారదర్శకంగా ఓటరు తుది జాబితా

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : జనవరి నెల 5వ తేదీ వరకు అందుకున్న 6,7,8 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తుది ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రి యను పారదర్శకంగా పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కార్యాల యంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం మందిరంలో ఎన్నికల విభాగం సిబ్బందితో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ 6,7,8, ఫామ్స్‌ను పూర్తి స్థాయిలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది ఓటరు జాబితాను పారదర్శకంగా పూర్తి చేయాలని ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సూపర్‌వైజర్లు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసు కోవాలన్నారు.ఎఇఆర్‌ఒలు దేవీ కుమారీ, శ్రీనివాసులు, నిర్మలానంద బాబా పాల్గొన్నారు.

'జగనన్నతోడు'తో చిరు వ్యాపారులకు లబ్ధి

జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు : చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా జగనన్న తోడు పథకానికి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపకల్పన చేసి, జిల్లాలో 8 విడతల్లో రూ. 165.60 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని జడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా అర్హులైన చిరు వ్యాపారస్తులకు రూ. 10 వేల చొప్పున బ్యాంకులు కొత్తగా మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలను, వడ్డీ రీయింబర్స్మెంట్‌ను గురువారం ఉదయం తాడేపల్లిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాల యం నుంచి సిఎం బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ విధానంలో కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణం నుంచి జడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి.ఆర్.డి.ఎ పిడి సాంబశివారెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, జగనన్న తోడు లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం అరుణమ్మ మాట్లాడుతూ ప్రజా సంకల్ప పాదయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు జగనన్న తోడు పథకం ద్వారా 10వేలు వడ్డీ లేని రుణాలను అందజేసి చిరు వ్యాపారులు, సాంప్రదాయ, హస్త కళాకారులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ మాట్లా డుతూ జిల్లాలో జగనన్న తోడు పథకం ఎనిమిదో విడత కింద 18858 మంది చిరు వ్యాపారులకు రూ.19.95 కోట్ల నేరుగా వారి ఖాతాలకు జమ చేసినట్లు తెలిపారు. అలాగే వడ్డీ జమ కింద 27636 మంది లబ్ధిదారులకు రూ. 52.86 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం చిరు వ్యాపారులు ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో కలిసి మెగా చెక్కులను ఆవిష్కరించారు.



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న అరుణమ్మ, జెసి కూర్మనాథ్

'ఎస్ఎస్ఎ' ఉద్యోగుల సమ్మె విరమణ

ప్రజాశక్తి-నెల్లూరు :సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పార్ట్ టైం కేజీబీవీల సమస్యలపై సమగ్ర శిక్ష జిల్లా ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మెను ఉద్యోగులు విరమించుకున్నారు. బుధవారం రాత్రి ప్రభుత్వ ప్రతినిధులతో నిర్వహించిన చర్చల్లో ఉద్యోగులకు స్పష్టమైన హామీలు రావడంతో సమ్మెను విరమించి విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. డిసెంబరు 20వ తేదీ నుంచి జనవరి 10వ తేది వరకు సమగ్ర శిక్ష లోఉన్న అన్ని విభాగాలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం, గ్రాడ్యుటి అమలు, ఎక్స్రేషియా అమౌంట్ పెరుగుదల, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఖచ్చితమైన జాబ్ చార్ట్ఇవ్వాలని తదితర 16 న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా సమ్మె బాట పట్టారు. చర్చలు సఫలం కావడం, జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లుజేఏసీ జిల్లా కమిటీ తెలిపారు. సమగ్ర శిక్ష జెఎసి జి. సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు. నేటి నుండి విధులలో పాల్గొననున్నారు.





ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఇంటింటి 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుంది. ప్రతి వార్డులో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుకి స్వాగతం పలుకుతున్నారు. టిడిపి నేతలను ఇళ్లలోకి ఆహ్వానించి మద్దతు తెలుపుతూ సమస్యలు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకోచేష్టలు, చేతగాని పరిపాలన – రాష్ట్రంలో వైసిపి నేతల విచ్చలవిడి దోపిడీలు, దందాలను ప్రజలకు నాగేశ్వరరావు వివరిస్తున్నారు. బుధవారం పట్ట ణంలోని 27, 28 వ వార్డుల పరిధిలోని యాదవపాలెం, రజకపాలెం ప్రాంతాల్లో ప్రచారం ఇంటూరి ప్రచారం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, 27వ వార్డు అధ్యక్షుడు పాకల మాల్యాద్రి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకష్ణ, వార్డు నాయకులు బక్కమంతల మనోజ్, హరీష్, మమత, వెంకటరత్నం, పామర్తి సాయి, అమ్మన బోయిన వేణు, మహేష్, గోకరాజు అంకమ్మ, మేడా నరసింగరావు, పెరుగు వెంక టేశ్వర్లు, శంకర యాదవ్, కొత్తకోట మహేష్, మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు చిలక పాటి మధు, షేక్ రఫీ, పొడపాటి మహేష్, షేక్ మున్నా, చుండూరి శ్రీను, షేక్ సలాం, ముచ్చు వేణు, పులి నాగరాజు, జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, మమ్ముషా, అత్తంటి శివకష్ణ, గుమ్మా శివ, మచ్చ మనోహర్ ఉన్నారు.



టిడిపిలో చేరినవారితో ఇంటూరి నాగేశ్వరరావు

టిడిపిలో 16 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని రావూరు పంచాయతీ పరిధిలోని మొండివారిపాలెం గ్రామానికి చెందిన 16 కుటుంబాలు గురువారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారంతా పసుపు కండువాలు కప్పుకున్నారు.గ్రామానికి చెందిన ప్రళయకావేరి పోలయ్య, వాయిల భాస్కర్,వాయిల బాబు, ప్రళయకావేరి శ్రీకాంత్, వాయిల బాబు, వాయిల కుమార్, ప్రళయకావేరి గోవిందు, ప్రళయకావేరి వేడుకొండలు, వాయిల సూరి,వాయిల రమణయ్య, వాయిల రాము, వాయిల గోవిందు,కాటంగారి నరస య్య, కాటంగారి రామకష్ణ, ప్రళయకావేరి పోలయ్య, వాయిల బుజ్జయ్య లు టిడిపి లో చేరారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్లప్రోలు హరిప్రసాద్, స్థానిక నాయకులు పోలుగంగు కష్ణ, గొల్ల ప్రోలు లక్ష్మీనరసింహ, గొల్లప్రోలు సుబ్బారావు, అట్లా కోటయ్య, బొజ్జ సుధాకర్ ఉన్నారు.

వడ్డే ఓబన్నకు నివాళి

నెల్లూరు అర్బన్ : నెల్లూరు నగరం జేమ్స్ గార్డెన్‌లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరిగాయి. ఎపి వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు గుంజి దయాకర్ మాట్లాడుతూ రాయల సీమ ప్రాంతంలో కర్నూలు జిల్లాలో పుట్టిన వడ్డే ఓబన్న తెల్ల దొరలకు వ్యతిరేకంగా 1846 సంవత్సరంలో ఉద్యమిం చారని కొనియాడారు. వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లం కొండ బాల వెంకటేశ్వర్లు అచ్చితిరుపాలు, బి నాని మస్తానయ్య సురేంద్ర పాల్గొన్నారు.




వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కందుకూరు తెరపైకి రూప్‌కుమార్ యాదవ్

వైసిపి అధిష్టానం పరిశీలన - పోటీకి సంసిద్ధత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ పేరును ఆ పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. అవకాశం ఇస్తే పోటీ చేయడానికి రూపు కుమార్ యాదవ్ సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుత కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యుడు మానుగుంట మహీధర్ రెడ్డికి బదులు వచ్చే శాసనసభ ఎన్నికల్లో వెనకబడిన తరగతులకు చెందిన అభ్యర్థిని రంగంలోకి దించాలని వైసిపి అధిష్టానం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కనిగిరి ఎంఎల్‌శ్రీ బుర్ర మధుసూదన్ యాదవ్, నెల్లూరు ఎంఎల్‌ఎ డాక్టర్ పాలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌లను పార్టీ అధిష్టానం సంప్రదించింది. అయితే వారిద్దరూ కందుకూరు నుంచి పోటీ చేయడానికి ఆసక్తికనబరచలేదు. దీంతో వైసిపి అధిష్టానం కనిగిరికి చెందిన డాక్టర్ పెరుగు మురళీకష్ణ యాదవ్, టంగుటూరు మండలానికి చెందిన బొట్ల రామారావుతోపాటు పోలుబోయిన రూపు కుమార్ యాదవ్ పేర్లను పరిశీలిస్తుంది. బోట్ల రామారావు ఆర్థికంగా స్థితిమంతుడు కాదు. డాక్టర్ పేరుగు మురళీకష్ణ కందుకూరు నుంచి పోటీ చేయడానికి అంగీకారం తెలపలేదు. రూప్‌కుమార్ యాదవ్ మాత్రం కందుకూరు నుంచి పోటీ చేయ డానికి సిద్ధపడ్డారని తెలిసింది. రూప్‌కుమార్ యాదవ్ మాజీ మంత్రి, నెల్లూరు సిటీ శాసనస భ్యుడు పోలుబోయిన అనిల్ కుమార్ చిన్నాన్న. ప్రస్తుతం నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా పనిచేస్తున్నారు. గతంలో ఆయన నెల్లూరు సిటీ పార్టీ అభ్యర్థత్వం అనిల్ కుమార్ కు బదులు ఈసారి తనకు ఇవ్వాలని వైసిపి అధిష్టానాన్ని కోరారు. అప్పటి నుంచి అనిల్ కుమార్ యాదవ్, రూప్ కుమార్ యాదవ్‌ల మధ్య అభిప్రాయభేదాలు కొనసాగుతున్నాయి. వైపిపి నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్పులు చేర్పులు చేసే నేపథ్యంలో రూపు కుమార్ యాదవ్ పేరు తెరపైకి తెచ్చింది. ప్రస్తుత కందుకూరు ఎంఎల్‌శ్రీ మానుగుంట మహేందర్ రెడ్డి అభిమానులు కొత్త వ్యక్తులను కందుకూరు నుంచి పోటీ చేయించడంపై గరంగరంగా ఉన్నారు.



రూప్‌కుమార్ యాదవ్
నెల్లూరు డిప్యూటీ మేయర్




ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో విధ్వంసం తప్ప అభివద్ధి శూన్యమని మాజీ మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలోని 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, బాలాజీ భవన్ తదితర ప్రాంతాల్లో జరిగిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి – జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయ కురాళ్లతో కలిసి గురువారం ఆమె పర్యటించారు. వైసిపి అరాచక పాలన గురించి ఆమె ప్రజలకి వివరించారు.

విద్యుత్ సేవలపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : వ్యవసాయనికి సంబంధించిన సర్వీసులను తక్షణమే మంజూరు చేయాలని, ఆ సర్వీసులకు ట్రాన్స్‌ఫార్మర్లను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లా పరిధిలోని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గురువారం విద్యుత్ భవన్ నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినియోగదారునికి ఇచ్చే విద్యుత్ బిల్లు ఐ.ఆర్.డి.ఏ. ద్వార స్కానింగ్ చేసి బిల్లు ఇవ్వాలని, మ్యానువల్ బిల్లింగ్ ఎక్కడ జరగకూడదని తెలిపారు. వినియోగదారునికి స్కానింగ్ ద్వారా ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లును సకాలంలో ఇవ్వడం మన సంస్థ ప్రథమ కర్తవ్యమన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జీఐఎస్ సర్వే త్వరగా పూర్తిచేయాలన్నారు. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, అసిస్టెంట్ ఇంజనీర్స్ కల్పన, అనిల్,నరసింహారావు పాల్గొన్నారు.



మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని సాలిపేట గ్రామానికి చెందిన అశోక్ కుమార్ దుకాణం పై దాడి చేసి 30 బ్రాందీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు గురువారం తెలిపారు. అక్రమ పద్ధతిలో మద్యం అక్రమాలు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు తెలియజేయడంతో పోలీసులు మెరుపు దాడి చేశారు. అశోక్ కుమార్ దుకాణంలో ఉన్న 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా బీద రవిచంద్ర జన్మదిన వేడుకలు



బీద రవిచంద్రకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి -నెల్లూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. టిడిపి నేతలు రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి బాబు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం నందు భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్.అబ్దుల్ అజీజ్ , కోటంరెడ్డి గిరిధర్ , చెంచల బాబు యాదవ్, బొమ్మి సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.జన్మదిన వేడుకలకు హాజరైన టిడిపి నాయకులకు, కార్యకర్తల కు అబ్దుల్ అజీజ్ కేక్ తినిపించి మిఠాయిలు పంచి సంతోషం పంచుకున్నారు. మంచి మనసున్న వ్యక్తి, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బీద.రవిచంద్ర ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకున్నారు.



బీద రవిచంద్ర జన్మదిన వేడుకలను పురస్కరించుకుని టిడిపి జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టిడిపి ముఖ్య నేతలు , కార్యకర్తలు

లే అవుట్ ఏర్పాటులో అక్రమాలు

లబ్ధిదారులకు తిప్పలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :లే అవుట్ ఏర్పాటులో అధికారులు వ్యవహరించిన తీరుకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండంలోని నరుకూరు పంచా యతీ పరిధిలోని సర్వే నంబర్ 1 లోని 4.07 ఎకరాల భూమిలో పన్నెండేళ్ల కిందట రాయల్ సిటీ పేరుతో ఒక లే అవుట్ వెలిసింది. ఆ లే అవుట్ ఏర్పాటుకు అప్పటి రెవెన్యూ శాఖ అధికారులు అనుమతులు మంజూరు చేశారు.ప్రభుత్వ అనుమతులతో ఏర్పాటు చేసిన లే అవుట్ కావడంతో ఇళ్ల నిర్మాణాల కోసం పలువురు ప్లా ట్లు కొనుగోలు చేశారు. అయితే అప్పట్లో ఏ శాఖ అధికారులు ఈ రాయల్ సిటీ లే అవుట్ కు అనుమతులు మంజూ రు చేశారో ఇప్పుడు అదే శాఖ అధికారులు అదే రాయల్ సిటీ లే అవుట్ అక్రమం అంటూ అభ్యంతరం చెబుతున్నారు. ఆ లే అవుట్ విషయంలో అధికారులు ఆడుతున్న నాటకంలో ప్లాటు కొనుగోలు చేసిన వారు పావులుగా మారారు.



రాయల్ సిటీ లే అవుట్

అమలుకాని జిఒ నెంబర్ 596

అసైన్డ్, జలవనరులు, పోరంబోకు, స్థలాలకు అనుభవదారులకు యాజమాన్యం హక్కులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్ 596 ను తెరపైకి తెచ్చింది. దాని ప్రకారం రాయల్ సిటీ లే అవుట్ ప్రభుత్వ భూమి అయినా 12 ఏళ్ళ అనుభవిస్తున్న వారికే యాజమాన్యం హక్కులు ఉంటాయి. అనుభవదారుల నుంచి ఏదేని ఒక ఆధారాన్ని పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ చేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఆ స్థలాలపై మూడు రిజిస్ట్రేషన్లు జరిగి ఉన్నాయి. అప్పటి అధికారులు డి–ఫామ్ పట్టా లు కూడా పంపిణి చేసి ఉనా్రు. అన్ని ఆధా రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా వున్నప్పటికీ ఆ ఇంటి నివేశన స్థలాల విషయంలో రెవన్యూ శాఖ ఇబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై బాధి తులు ఆందోళన చెందుతున్నారు.



నరేంద్ర బాబుకు అవార్డు


నెల్లూరు :ప్రముఖ కవి, రచయిత తెలుగు పాధ్యాయులు, గుండాల లక్ష్మమ్మ నరసయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండాల నరేంద్ర బాబును సాహితీ అవార్డు వరించింది. తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ విశిష్ట సేవా పురస్కారం లభించింది. గురువారం ఏలూరులో నిర్వహించిన "సాహిత్య సంక్రాంతి సంబరాలు" ప్రత్యేక కార్యక్రమంలో ఎపి రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఏలూరు శాసన సభ్యులు ఆళ్లకాని కష్ణ శ్రీనివాస్, డాక్టర్ బోయి భీమన్న సతీమణి ప్రముఖ కవయిత్రి బోయి హైమావతి, ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తదితరుల చేతుల మీదుగా ఆయన ప్రతిష్టాత్మక అవార్డును అందకున్నారు. జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువా,ఐదు వేల రూపాయలనగదు దీనితో పాటుగా బహూకరించారు. ఆయనను పలువురు సాహితీవేత్తలు అభినందించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె


ఆత్మకూరు శిబిరంలో కూర్చొన్న అంగన్‌వాడీలు


ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


ఉదయగిరిలో


బిట్రగుంటలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 30 రోజుల నుంచి అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేస్తూ ఉంటే విధులకు హాజరు కాకపోతే వారిపై ఎస్మా చట్టాన్ని ఉపయోగి స్తామని చెప్పడం దుర్మార్గమని పలువురు వక్తలు పేర్కొన్నారు . శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపల్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. వీరికి మద్దతుగా ఐద్వా , పలు ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు నాయకులు మాట్లాడారు. గతంలో చంద్ర బాబు కార్మికులను గుర్రాలతో తొక్కించి ఎలక్షన్ లో 23 సీట్లకే పరిమిత మయ్యా రన్నారు.దీంతో ఇంట్లో కూర్చున్నారు. అదే దూరంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగస్తులను కార్మికులను , ఇబ్బందులకు గురి చేస్తే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు.

కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిపిఎం నాయకులు ఆత్మకూరు నాగయ్య, మాజీ


వరికుంటపాడులో

మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, ఏపీ రైతు సంఘం నాయకులు ఎల్ కె ప్రసాద్ , కష్ణమోహన్, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, ఆళ్ల హజరత్తయ్య , ఐద్వా నాయకు రాలు గుల్జార్ బేగం, కళాకారుడు గద్దర్ బాబు, వాగాల శ్రీహరి, డివైఎఫ్ఐ నాయకులు నందా శీను, ఎస్ఎఫ్ఐ నాయకులు ఖాదర్ బాషా, నాని, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా సిపిఎం పార్టీ రైతు సంఘాల నాయకులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, ఏపీ రైతు సంఘం నాయకులు లక్కు కష్ణ ప్రసాద్, అంగన్వాడి కార్యకర్తలు జమీల, పద్మావతి విజయమ్మ , పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

.అంగన్వాడీ కార్యకర్తలకు సమాన పనికి


కావలిరూరల్‌లో

సమాన వేతనం ఇవ్వాలని బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు మండలంలో అంగన్వాడీ కార్యకర్తలకు వామపక్షాలు , టిడిపి ,జనసేన, కాంగ్రెస్, అంబేద్కర్ ఇండియన్ మిషన్ మద్దతు పలికాయి. బోగోలు పంచాయతీ అరుంద తీయవాడలోని అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వం అధికారులు రీ ఓపెనింగ్ చేసే కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలు, వామపక్షాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడారు.


కార్యక్రమంలో బోగోలు మండల అంగన్‌వాడీ కార్యకర్తలు ,సిపిఎం, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీ వారు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట 31వ రోజు కూడా సమ్మె యథావిధంగా కొనసాగింది... సమ్మె లో భాగంగా మండల సిఐటియు నాయకుడు మట్టే హరి నారాయణ మాట్లాడుతూ.. గత నెల 12 నుంచి చేపట్టిన సమ్మె సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఇంక కొనసాగేలా ప్రవర్తించడం గమనర్హమని క్రిస్మస్, జనవరీ 1 శిబిరాల్లో చేసుకోవాల్సి వచ్చింది. . ఈసందర్భంగా సిఐటియు నాయకురాలు రజియా మాట్లాడారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్‌లు విజయ లక్ష్మి, ఉమ, వెంగమ్మ, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

మున్సిపల్ కార్మికులు సిఆర్‌పిలను ఆదుకున్నట్లుగా మమ్ములను ఆదు కోవాలని అంగనవాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిడిపిఒ కార్యాలయం ఎదుట 31వ రోజు సిఐటియు అధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో నాయకులు కాకు వెంకటయ్య పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, చాంద్ బేగం, రమాదేవి, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న క్రీడాకారులు

రసాభాసగా ఆడుదాం.. ఆంధ్రా

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఆటలు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి అంటారు. ఆ కోణంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం.. ఆంధ్ర పేరుతో గ్రామస్థాయిలో సచివాలయాల పరిధిలో ఆటల పోటీలు అధికారికంగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం ఒకటైతే క్షేత్రస్థాయిలో అది పక్కదారి పట్టి మరోరకంగా పరిస్థితులు దారి తీశాయి. మండలంలో రెండవ రోజు ఆటల పోటీల్లో భాగమైన గురువారం కొంత గందరగోళ పరిస్థితులకు దారితీసింది. మొదటిరోజు ఆటల పోటీల్లో కబడ్డీ ఆడుతుండగా ఓ క్రీడాకారునికి గాయాలైన సంఘటన విధితమే. ఆమెను వైద్యశాలకు తరలించి వైద్యం అందజేశారు. రెండవ రోజు ఆటల పోటీల్లో పెద్దిరెడ్డిపల్లి వరికుంటపాడు గ్రామాలు క్రీడాకారులు ఆడేందుకు సిద్ధపడగా అక్కడ ఇరు గ్రూపుల మధ్య తలెత్తిన చిన్నపాటి గొడవలు పెరిగి పెద్దవిఅయి తారస్థాయికి చేరాయి. ఆడేందుకు వచ్చిన క్రీడా జట్లు పరస్పరం గొడవలు పడుతున్న సందర్భంలో ఎంపీడీఓ చేవూరు శ్రీదేవి జోక్యం చేసుకొని వాదించే క్రమంలో అసభ్య పదజాలంతో ఎంపీడీఓ మాట్లాడారని వరికుంటపాడు జట్టు ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. పరిస్థితి అర్థం చేసుకున్న వరికుంటపాడు ఎస్ఐ కే .సుమన్, తహశీల్దారు ఎన్ .మల్లికార్జునరావు ,రంగంలోకి దిగి చర్చలతో వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. స్నేహభావం పెంపొందించే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుంటే గ్రామీణ ప్రాంతాల్లో శత్రుత్వానికి దారితీస్తున్నాయంటూ స్థానికులు అంటున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి స్నేహపూరిత వాతావరణం నెలకొల్పాలని మండల ప్రజలు కోరారు.

ప్రజాశక్తి-సంగం

స్థానిక జెడ్‌పి హైస్కూల్ క్రీడా మైదానంలో జరుగుతోన్న ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను తహశీల్దార్ నాగరాజు పరిశీలించారు.ముందుగా షటిల్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం షటిల్ ఆటను ఆడి క్రీడాకారులలో ఉత్సాహం నింపారు. ఈ క్రీడా పోటీలకు మండల పరిధిలో నుండి పలు షటిల్ టీం జట్లు పాల్గొని పోటాపోటీగా షటిల్ ఆటను ఆడారు. సంగం టీం రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా ఉత్సాహంగా ఆడాలని అన్నారు.గ్రామీణ యువకులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు జానకిరామ్, మల్లయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలో రెండో రోజు కూడా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు జరిగాయి. మండల స్థాయిలో బ్యాడ్మింటన్ విన్నర్లుగా నెల్లూరు పాలెం సచివాలయం నుంచి సిహెచ్. కార్తీక్, ఏ .అశోక్ లు గెలుపొందారు. ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభమయ్యే నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు



ఆటలు ఆడుతున్న దృశ్యం

ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు . క్రికెట్ సెమీఫైనల్ మ్యాచ్‌లు ఈరోజుతో ముగిశాయి. రేపు ఉదయం 10 గంటలకు ఎస్ ఆర్ జె డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. యువత ఎంతో ఉత్సాహంగా క్రీడా స్ఫూర్తితో పాల్గొంటున్నట్లు తెలిపారు. రేపు మహిళల బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని హైస్కూల్‌ల నుంచి ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అడ్మిన్ లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలు చేయాలి

ప్రజాశక్తి- బిట్రగుంట

ఎన్,పి,ఎస్ కింద పనిచేస్తున్న కేంద్ర రైల్వే ఉద్యోగస్తులను ఓ, పి ,ఎస్ కిందకి మార్చాలని బిట్రగుంట సంగ్ అధ్యక్షుడు గోవిందరాజులు పేర్కొన్నారు. ఎన్,ఎఫ్,ఐ,ఆర్. ఎస్,సి, ఆర్,ఈ, ఎస్ ఆధ్వర్యంలో రైల్వే నాయకులు డాక్టర్ మర్రి రాఘవయ్య పిలుపు మేరకు గురువారం బిట్రగుంట రైల్వే కార్మికులు రైల్వే స్టేషన్ ముందు నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. బిట్రగుంట సన్ అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికులను అందరిని సమానంగా ఓ, పి ,ఎస్ విధానం కిందకు వచ్చేలా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రైల్వే కార్మికులందరూ డివిజన్ స్థాయిలో ధర్నాలు, నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పి ,జీవన్ కుమార్, విజయభాస్కర్, రాజశేఖర్, తులసి ,ఎస్ కె మస్తాన్, పవన్ కుమార్, వరప్రసాద్, తిరుపతి ,రమణ ,బ్రహ్మయ్య ,నాగరాజు, సురేష్, బిట్రగుంట రైల్వే శాఖ కార్మికులు, రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కార్యాలయ గోడలకు నోటీసులు ఏర్పాటు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తల ఇళ్ల దగ్గర షోకాజ్ నోటీసులను అంటించే ఏర్పాట్లను గురువారం . పూర్తిచేశారు. సచివాలయ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు మండలంలోని ప్రతి కేంద్రానికి వెళ్లి కేంద్రంలోనూ, అంగన్వాడీ కార్యకర్తల, ఆయాల ఇళ్ల దగ్గర గోడకు అంటించే ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఒక షోకాజ్ నోటీసులు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు రిజిస్టర్ పోస్టులో పంపే ఏర్పాటు చేయడం జరిగిందని కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జ్యోతి తెలిపారు. ఈ నోటీసు అందిన 10 రోజుల్లోగా కార్యకర్తలు, ఆయాలు విధుల్లోకి చేరి తగు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వాలన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లోఆడుదాం..ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా లైబ్రేరియన్ నారాయణరావు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాన మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి 58వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని బోగోలు మండలం, తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బీద రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా గురువారం టిడిపి కార్యాలయంలో కేకును కట్ చేసి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగేశ్వం రావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలు కేసులు పెట్టడం హత్యలు చేయడం తప్ప రాష్ట్రంలో ఎక్కడ అభివద్ధి జరిగినట్లు దాఖలా లేవని ,ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి పార్టీ గెలుపు కషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వర్ రెడ్డి, వై.వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు ,గద్దె కొండయ్య, పి మనోహర్, ఇండ్ల శ్రీనివాసులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చీరలు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని వెంగారెడ్డిపాలెం కాలువ కట్టపై ఉన్న గిరిజన కుటుంబాలకు వెన్నెలకంటి రాఘవయ్య మెమోరియల్ ఆంధ్ర రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయంతో చీరలు,దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి పాల్గొని 17 గిరిజన కుటుంబాలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని అందులో పండుగ వస్తున్న నేపథ్యంలో చీరలు, దుప్పట్లు పంపిణీ చేశామని గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ ప్రసాద్, డి శరవణ, వై బుజయ్య, వెంకయ్య చౌదరి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమించిన సమగ్రశిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి-కోవూరు

జేఏసీతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మె విరమించి విధుల్లో గురువారం చేరారు. సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో ఎంఇఒలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఏకోపాధ్యాయులు సెలవుపై వెళ్లినప్పుడు పక్క పాఠశాల నుంచి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పంపించారు. దీంతో ఇద్దరు ఉన్న పాఠశాలలు ఈ సమ్మె రోజుల్లో ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారాయి. సకాలంలో డేటా. బిల్లులు ఉన్నతాధికారులకు పంపించేందుకు ఉద్యోగులు లేకపోవడంతో పనులన్నీ ఆగిపోయాయి. మరో వైపు ఆడుదాం ఆంధ్రా, పాఠశాలల తనిఖీ, విద్యాదర్శిని విద్యార్థులకు పంపిణీ, తదితర కార్యక్రమాలు నత్తనడకన సాగాయి. కార్యాలయాన్ని సకాలంలో తెరవలేక పోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురయ్యారు. మొత్తంమీద సమగ్రశిక్ష ఉద్యోగులు విధుల్లో చేరడంపట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులకు భంగం వాటిల్లే విధంగా తయారుచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-22ను రద్దు చేయాలని రాష్ట్రంలో న్యాయవాదులు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిరసన ప్రదర్శనలు చేస్తున్నారని ఈ చట్టంపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు శుక్రవారం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు న్యాయవాదుల సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆత్మకూరు సెషన్స్ కోర్టు నుంచి ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది కె.వి శేషారెడ్డి ల్యాండ్ టైటిల్ యాక్ట్-22 చట్టం వలన జరిగే నష్టాలను వివరిస్తూ ఉన్న కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆత్మకూరు న్యాయవాదులు కేవీ శేషారెడ్డి, ఎల్‌వి రమణయ్య, షేక్ నజీర్ బాషా, సిరాజ్ మధుసూదన్, రమేష్, సంయుక్త కిసాన్ మోర్చా సభ్యులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు లక్కు కష్ణ ప్రసాద్, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మూలివెంగయ్య, ఉపాధ్యక్షుడు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మీపతి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య పాల్గొన్నారు.

ఈవిఎంలు, వివిప్యాడ్ మిషన్లపై అవగాహన

ప్రజాశక్తి-కావలిరూరల్

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఈవిఎంలు, వివిప్యాడ్ యంత్రాలపై ఎంపీడీఓ కార్యాలయ పరిపాలన అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రజలకు,రాజకీయ పార్టీ నాయ కులకు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారిశ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కావలి కాంసెన్సీలోని అనేక చోట్ల మొబైల్ క్యాంపుల ద్వారా ఈవిఎం,వివిప్యాడ్,మిషన్లపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ నిర్వహిస్తున్న కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలను ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముగ్గుల పోటీలకు ఆసక్తి గల వారు ఈ నెల 14 ,15వ తేదీలలో వారి వారి ఇంటి ముందు ముగ్గు వేసి సెల్ఫీ తీసుకొని వివరాలతో సహా 9408990899 నెంబర్ కు ఫొటోను పంపించాలని, వాటిలో మండలానికి పదిమంది చొప్పున 80 మందిని ఎంపిక చేసి జనవరి 18వ తేదీన వింజమూరులోని కాకర్ల కార్యాలయంలో మరోసారి ముగ్గుల పోటీని నిర్వహించి విజేతలను నిర్ణయిస్తామన్నారు. ఆసక్తిగల మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొనాలని తెలిపారు.

ఉల్లాసంగా సాగుతున్న వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని వేగూరు గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గురు వారం మండలస్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా సాగుతు న్నాయి. మొత్తం మండలంలోని 16 సచివాలయాలకు సంబంధించిన గెలిచిన టీంలు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఫిజికల్ డైరెక్టర్లు, దేవిక, మధుసూదన్‌రావు, రమేష్, పీఈటీలు వెంకటసుబ్బయ్య తదితరులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ పోటీలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నారు. గురువారం జరిగిన ఈ వాలీబాల్ పోటీలో మండల విద్యాశాఖ అధికారి రమేష్ పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

కాంగ్రి యువసేస్తం అధినేత కాంగ్రి సతీష్ నాయుడు ఆదరణ కేంద్రం కి, రూ.15 వేల విలువ చేసే నిత్యావసర వస్తువులు సంక్రాంతి కానుక గా వితరణ అందజేశారు. రెండున్నర సంవత్సరం కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేస్తున్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ అందిస్తున్న సహాయం ప్రశంసనీయమన్నారు. సతీష్ ప్రతినెలా 1వ తేదీ మేము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు,కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని పాల్గొన్నారు.


సరుకులు అందజేస్తున్న దృశ్యం

బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల వైసిపి ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మండలాధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి గురువారం తెలిపారు. ఈ బహిరంగ సభకు రాజ్యసభ సభ్యులు జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఉదయం 10 గంటలకు స్థానిక బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ జరుగనుందని అన్నారు. మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెడ్ పి టి సి ఎంపీటీసీలు సర్పంచులు సొసైటీ అధ్యక్షులు వివిధ వైసిపి పదవులు గల ప్రజా ప్రతినిధులు వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు అభిమానులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



19 నుంచి కులగణన

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని అన్ని సచివాలయ ప్రాంతాల్లో ఈ నెల 19 నుంచి కులగణన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీహరి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం దీనికి సంబంధించి మండలస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ కులగణన కార్యక్రమాన్ని వలంటీర్, సచివాలయ ఉద్యోగి సంయుక్తంగా చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కులగణనకు సంబంధించి ప్రజలు సమాచారం ఇవ్వాలే తప్ప వాటికి సంబంధించిన పత్రాలను సర్వే బందాలకు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించి ఈ కులగణన కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి నాగార్ వలి. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వివిధ శాఖల ఏఈలు జగదీష్, మాధవయ్య, ఏఈఎం వెంకటస్వామి, వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, ఎంఇఒలు రహీమ్, చెంచులక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బీద జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర 54 జన్మదిన వేడుకలను తెలుగు నాడు విద్యార్థి సంఘ నాయకులు చింతల బోయిన శివకష్ణ ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నియోజకవర్గ అభిమానుల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కేకును కట్ చేసి పుట్టిన రోజు సంబరాలు జరుపుకున్నారు. తొలుత భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులతో అత్యున్నత శిఖరాలు అవరోధించాలని కోరుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాబాషా ఖాన్, చిట్టిబ సురేష్, జల్లా యాదవ్, హరీష్ యాదవ్, చిమికల వెంకటేష్, బీపి యాదవ్, కొండలరావు యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె విరమణ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని సమగ్ర శిక్ష మండల విద్యాశాఖ అధికారి ఉదయగిరి లో పనిచేయుచున్న సిఆర్ఎంటిలు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లు గత నెల డిసెంబర్ 20 నుంచి సమాన పనికి సమాన వేతనం, ఎం టి ఎస్ అమలు, రెగ్యులర్ మొదలగు డిమాండ్ల కోసం సమ్మె చేయు చున్నారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వంతో జరిగిన చర్చలలో కొన్ని డిమాండ్లు ఒప్పుకోవడంతో గురువారం తిరిగి విధులకు చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలికి వినతి పత్రం అందజేశారు.


మాట్లాడుతున్న యుటిఎఫ్, జెవివి నాయకులు

అంగన్‌వాడీల సమ్మెకు యుటిఎఫ్, జెవివి మద్దతు

ప్రజాశక్తి కావలి-రూరల్

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరింది. ఆర్‌డిఒ కార్యాలయం వద్ద చేపట్టిన అంగన్వాడీల శిబిరం వద్దకు యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక, సంఘాల నాయకులు వచ్చి మద్దతు తెలిపారు. అనంతరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక యుటిఎఫ్ నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు తోట వెంకటేశ్వర్లు, పి జానకిరామ్, హరినారాయణరెడ్డి, యుటిఎఫ్ నాయకులు బి శ్రీదేవి, పలుపుతిరావు, సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, టి మాల్యాద్రి, వై కష్ణమోహన్, రఘురామయ్య ,సుబ్బానీటి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.స్థానిక కస్తూరి వీధిలోని సిపిఎం కార్యాలయంలో గురువారం పలు రాజకీయ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈసమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య అధ్యక్షత జరిగింది ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతాల వెంకట్రావు ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు కరవది భాస్కర్ ,టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, జనసేన పార్టీ నాయకులు పి సాయి విఠల్, ఎఫ్ బి ఐ నాయకులు పి మహేష్, పాల్గొన్నారు.


బొకె అందజేస్తున్న దృశ్యం

జూనియర్ సివిల్ జడ్జికు సన్మానం

ప్రజాశక్తి-కావలి

కావలి నుంచి పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ కోర్టుకు బదిలీపై వెళుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రొక్కం వరలక్ష్మిని గురువారం మాజీ ఏ.జి.పి., ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, న్యాయవాదులు కలిసి సత్క రించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జడ్జిగా వరలక్ష్మి పనిచేశారన్నారు. కొంత కాలమే అయినా కొన్ని కేసుల్లో ఆమె మంచి తీర్పులు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాఘవరావు, జోసెఫ్, కోమలి, అలేఖ్య, వారి సిబ్బంది విజయకుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-కావలి:నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి మండల టౌన్ ఎం. ఆర్. పి.ఎస్.,ఎం ఎస్ పి నూతన కమిటీల నిర్మాణం గురువారం కావలి పట్టణంలో జరిగింది.మహాజన నేత మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు కావలి మండల, టౌన్ నూతన కమిటీలు ఎం.ఎస్.పి.కావలి నియోజక వర్గం అధ్యక్షులుగా అక్కిలగుంట ఏసు రత్నం మాదిగ, ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగ అధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కో కన్వీనర్ సూరిపాక ఉదయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి:పట్టణంలోని శ్రీసాయి డిగ్రీకళాశాలలో గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్ బీసీఈఫ్ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీల అభ్యున్నతికి బి.సి ఎంప్లాయిస్ ఫెడరేషన్ కావలిలో ఏర్పడటం శుభపరిణామని పేర్కొన్నారు.తదువరి బీసీ ఈఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో కావలి పట్టణం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అత్యున్నత అధికారులచే బీసీఈఎఫ్ క్యాలండర్ ఆవిష్క రణను నిర్వహించారు.కార్యక్రమంలో అన్నం. శ్రీనివాసులు, తుమ్మ.రవి, వాసిలి.సురేష్, మాధవ, పి.చెన్నకష్ణయ్య, పలువురు అభినందించారు.

కబడ్డీ పోటీలకు 35మంది ఎంపిక

ప్రజాశక్తి-కావలి:జిల్లా బాలుర, బాలికల జూనియర్ కబడ్డీపోటీల జట్లకు గురువారం జరిగిన ఎంపికలో 35 మంది ఎంపిక య్యారని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నగళ్ళశ్రీనివాసకిరణ్, తెలిపారు.ఈ సందర్భంగా 20 మంది బాలురు,15 మంది బాలికలు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 16 వ తేదీనుండి కావలి మినీ స్టేడియంలో కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలలనుండి సెలక్షన్ కు వచ్చిన వారికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.ఈ ఎంపిక చేసిన వారిలో సెలక్షన్ కమిటీలో సీనియర్ క్రీడాకారులు గడ్డం శ్రీనివాసులు, జి. వి. మణి, ఎం.రవిబాబు, విఎస్ యు కళాశాల పీడీ చేవూరి మణికంఠ పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలిపై దాడి

ప్రజాశక్తి-కావలి:రెండవ డివిజన్ పుల్లారెడ్డి నగర్‌లో మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలిగా డైలీ వేజ్ లో పనిచేస్తున్న దావులూరి రమాదేవి పై గురువారం స్థానిక షాపు యజమాని దాడిచేశారు. పారిశుధ్య పనుల నిమిత్తం ఆమె ఉదయం పుల్లారెడ్డి నగర్లో విధులు నిర్వహిస్తూ ఉండగా, స్థానిక కిరాణా దుకాణం నడుపుతున్న వ్యక్తులు దాడి చేశారు. సమ్మె అనంతరం ఈరోజు విధుల్లోకి వెళ్లిన ఆమె ఆ షాప్‌నకు బాకీ 60 రూపాయలు ఉన్నదని దాడి చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందు తున్న ఆమెను కార్మిక నేతలు, పరామర్శించారు. మున్సిపల్ కార్మికులపై ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను కోరారు.

12న డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-కావలి:జనవరి 12వ తేదీ శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు "డయల్ యువర్ డిఎం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు .ప్రజలు, ప్రయాణికులు 9959225643 నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కోరారు.

ఆటల పోటీలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:పట్టణంలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు గవర్నమెంట్ హై స్కూల్ ప్రాంగ ణంలో 13,14,15 తేదీలలో జరుగ నున్నాయి. ఈ క్రీడా పోటీలలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొనాలని డివైఎఫ్ఐ నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ క్రీడా ప్రాంగణంలో క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్, షటిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివరాల కోసం జెకె సైకిల్ షాప్, మదీనా జ్యువెలరీ షాప్ లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.